India Media Monitor

# Andhra Jyothi

## Maldives Govt give the permission operator Male airport again

**Date: 20/12/2013 | Edition: Hyderabad | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 23 H: 14**

Clip: 1 of 1

### మాల్దీవుల ప్రభుత్వం ఆహ్వానిస్తే

# మాలే విమానాశ్రయాన్ని నడిపిస్తాం..

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మాల్దీవుల్లోని మాలే విమానాశ్రయ కాంట్రాక్టును రద్దు చేసినప్పటికీ కొత్త ప్రభుత్వం అవకాశం కల్పిస్తే దాని నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టును విజయవంతంగా నిర్వహించే దిశగా సాగుతున్న తరుణంలో నెలకొన్న రాజకీయ పరిణామాల మూలంగా కాంట్రాక్టును రద్దు చేశారని, ఇందుకు ప్రతిగా 140 కోట్ల డాలర్ల పరిహారాన్ని తాము కోరామని చెప్పారు. పరిహారాన్ని పొందేందుకు సంబంధించిన ఆర్బిట్రేషన్ ప్రక్రియ సింగపూర్ కోర్టులో కొనసాగుతోందని తెలిపారు. అబ్దుల్ గయూమ్ సారథ్యంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఈ ఎయిర్‌పోర్టును నిర్వహించాలని తమను ఆహ్వానిస్తే... అందుకు సిద్ధంగా ఉన్నామని గురువారంనాడిక్కడ టై హైదరాబాద్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జీఎం రావు విలేకరులతో అన్నారు.

### ఇస్తాంబుల్ ఎయిర్‌పోర్ట్ నుంచి వైదొలగం

ఇస్తాంబుల్‌లోని సబిహా గోకెన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వైదొలగే ఆలోచన ప్రస్తుతానికి లేదని, ఇందులో తమ పెట్టుబడులు కొనసాగుతాయని జీఎం రావు తెలిపారు. భారీ స్థాయిలో పెరిగిపోయిన అప్పులను (40,000 కోట్ల రూపాయలు) తీర్చుకునేందుకు ఈ విమానాశ్రయంలో వాటాలను (40 శా తం వాటా) విక్రయిస్తున్నట్టు వచ్చిన వార్తలను ఆయన కొట్టిపారేశారు. తాము పోర్ట్‌ఫోలియో వ్యూహాన్ని అనుసరిస్తున్నామే తప్ప వాటాను విక్రయించాలని భావించడం లేదని అన్నారు.



టెస్ సదస్సులో మాట్లాడుతున్న జీఎం రావు

### జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ లిస్టింగ్‌పై దృష్టి

విమానాశ్రయాల వ్యాపారం కోసం విభజించిన జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్‌ను స్టాక్ మార్కెట్లలో నమోదు చేయాలనుకుంటున్నట్టు మల్లికార్జున రావు చెప్పారు. అయితే ఇందుకు సరైన సమయం అవసరమని, అందుకోసం వేచిచూస్తు

### జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ జీఎం రావు వెల్లడి

న్నామని తెలిపారు. ప్రస్తుతానికి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పరిస్థితులు అనుకూలిస్తే వెంటనే ఈ కంపెనీని లిస్ట్ చేస్తామన్నారు. ఫిలిప్పీన్స్‌లోని విమానాశ్రయ ఆధునికీకరణకు సంబంధించిన కాంట్రాక్టు తమకే లభిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### సవాళ్లు ఎదురైనా ముందుకే సాగాలి...

వ్యాపార నిర్వహణలో ఎన్నో రకాల సవాళ్లు ఎదురవుతాయని, వాటిని అధిగమిస్తూ ముందుకుసాగితేనే సరైన ఫలితాలు అందుతాయని జీఎం రావు పేర్కొన్నారు. టై ఎంటర్‌ప్రెన్యూరియల్ సమ్మిట్ (టెస్)లో ఆయన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. తమ కుటుంబ వ్యాపారాల నిర్వహణ నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన తీరును ఆయన ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థి నాయకుడిగా, బ్యాంకర్‌గా, వ్యాపారిగా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దిగ్గజంగా ఎదగడంలో తాను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని, అయితే వీటిని అధిగమించేందుకు అనుసరించిన మార్గాలే ఈ రోజున తనను ఈ స్థాయికి తెచ్చాయన్నారు. ఒక కంపెనీ చిరకాలం మనుగడ సాగించాలన్న వ్యూహంతో తాము పని చేస్తున్నామని జీఎంఆర్ పేర్కొన్నారు. ఈ సదస్సులో మై హోమ్ చైర్మన్ రామేశ్వర్ రావు, పీపుల్స్ క్యాపిటల్ అధినేత శ్రీనిరాజు, టై హైదరాబాద్ ప్రెసిడెంట్ మురళి బుక్కపట్నం పాల్గొన్నారు.